అన్ని పార్టీల నాయకులతో కలిసి టీ తాగిన నేదురుమల్లి

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి మేల్కొలుపులో భాగంగా వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలోని అమ్మ వారిపేట సచివాలయం 5వ వార్డు దొమ్మరపాలెంలో 2వ రోజు గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఐ సుప్రీం రెస్టారెంట్ వద్ద నియోజకవర్గ టిడిపి,జనసేన నాయకులతో కలసి కాసేపు కాఫీ తాగుతూ స్థానికంగా ఉన్న పలు విషయాలపై చర్చించారు.

భూ రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయండి : సీసీఎల్ఏ సిద్ధార్థ జైన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భూ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని సీసీఎల్ఏ సిద్ధార్థ జైన్ ఆదేశించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి తహసీల్దారు కార్యాలయంలో శనివారం భూ రీసర్వేపై సమీక్షించారు. అదేవిధంగా రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ... రీ సర్వే కార్యకమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రీ సర్వే చేసే సమయంలో రైతులు తమ భూములు వద్దకు వెళ్లి హద్దులు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలని ఆయన సూచించారు. భూ సమస్యలు పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేస్తోందన్నారు. ఇక శ్రీకాళహస్తి మండలంలో భూ రీసర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తిలో మొత్తం 61 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని... ఇందులో ఇంతవరకు తొమ్మిది రెవిన్యూ గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామని అధికారులు తెలిపారు. ఇక ప్రస్తుతం 10 రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే జరుగుతోందన్నారు. మండలంలోని బోరవాని పల్లెలో 140 మ్యుటేషన్లు జరగడం పట్ల సీసీఎల్ఏ సిద్ధార్థ జైన్ హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి మండలంలో భూ రీ సర్వేపై సిద్ధార్థ జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట తిరుపతి జాయింట్ కలెక్టరు డీకే బాలాజీ, శ్రీకాళహస్తి తహసీల్దారు ద్వారకనాథరెడ్డి, ఆర్డీవో కార్యాలయ డీఐ గురవయ్య, ఆర్ ఐలు దివాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పారవోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - వెంకటగిరి : ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును వెంకటగిరి మండలంలోని పారవోలు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.. తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డాక్టర్లు ప్రజలకు ఎటువంటి సేవలు చేస్తున్నారు అని అడిగి తెలుసుకొని అక్కడ ఏర్పాట్లును పరిశీలించినారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులకు వారి చేతుల మీదుగా ప్రజలకు అందించినారు.

పెద్దిరెడ్డి పెత్తందారీ నశించాలి : టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుండి పుంగనూరు శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన ప్రత్యర్థులను అణచివేయడానికి అగ్రవర్ణ దురహంకారంతో అవలంబిస్తున్న పెత్తందారీ నశించాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మరియు సుదీర్ఘ కాలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా విశిష్ట సేవలందించిన తమ అభిమాన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు చెరసాల నుండి త్వరగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ శ్రీకాకుళం నుండి కుప్పం కు సైకిల్ యాత్ర చేస్తున్న శ్రీకాకుళం వాసులపై పుంగనూరు నియోజకవర్గానికి చెందిన కొందరు రౌడీలు దౌర్జన్యం చేసి అసభ్య కరమైన మాటలతో దాడి చేయడాన్ని యావత్ పౌర సమాజం తీవ్రంగా ఖండిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పౌరులు అనుభవించకుండా అడ్డుకుంటున్న పెద్దిరెడ్డి పెత్తందారీతనం భూస్థాపితం అయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆరోపించారు.దోపిడీ సొమ్ముతో బలిసి కొట్టుకుంటున్న పెద్దిరెడ్డి ప్రైవేటు సైన్యానికి పట్టిన బలుపును దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీకి విద్యుత్ కష్టాలు

తాగునీటికి కటకట.. పాలక పక్షం నాయకుడు అధికారుల తీరుపై రోడ్డుపై నిరసన

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలంలోని సీ రామాపురం పంచాయతీ జగనన్న కాలనీలో విద్యుత్ కష్టాలతో ప్రజలు సతమతమవుతున్నారు. 15 రోజులుగా బోర్ మోటార్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపో వడంతో తాగునీరు రావడం లేదంటూ శనివారం గ్రామస్థులతో కలిసి వైఎస్ఆర్ సిపి నాయకులు జెడ్పీ టీసీ భర్త నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 110 మంది ఇల్లు కట్టుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. మాగ్రామానికి ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి మూడు బోర్లు మంజూరు చేశారన్నారు. అందులో రెండు బోర్లలో గ్రామానికి అవసరమైన నీరు ఉందన్నారు. మూడు నెలలుగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకుండా ఎమ్మెల్యే,స్థానిక ఎంపిపి చెప్పినా విద్యుత్ అధికారులు ఇబ్బంది పెడుతు న్నారని వాపోయారు. ప్రతి మూడు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు కావాలంటే 600 నుంచి 800 రూపాయలు ఖర్చు అవుతున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు సొంత నిధులతో బోరు కావలసిన వైర్లు తీసుకొచ్చి ఇచ్చి కనెక్షన్లు ఇవ్వాలని కోరినా లైన్ మేన్, ఎలక్ట్రికల్ ఏఈ పట్టించుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులు వీరిపై చర్యలు తీసుకుని తాగునీరు బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇప్పించాలని ఆయన కోరారు. గ్రామంలో ఇళ్లకు డబ్బు కట్టి సర్వీసులు తెచ్చుకున్న సర్వీస్ వైర్ ఇవ్వకుండా వారినే సర్వీస్ వైర్ కొనుక్కొని రావాల్సిందిగా చెబుతున్నారని అన్నారు. రేపటి లోపు తాగునీటి సమస్య పరిష్కరించకపోతే పాలకపక్షమైనప్రతిపక్షమైప్రజలపక్షాననిలబడి అధికారులకు వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ సంపూర్ణ ఆరోగ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నాయుడుపేట : పేదలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి,అమలు చేస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.శనివారం నాయుడుపేట మండలం కల్లిపేడు సచివాలయంలో వైకాపా తిరుపతి జిల్లా కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న దృఢ సంకల్పంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష,ఫ్యామిలీ డాక్టర్ విధానం వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టి మెరుగైన వైద్యం అందిస్తుందన్నా రని తెలిపారు ఈ కార్యక్ర మంలో పండ్లూరు సర్పంచ్ సిద్ధప్పరెడ్డి రాజేశ్వర మ్మ,కల్లిపేడు సర్పంచ్ కుంపటి రత్నమ్మ, చిలమత్తూరు సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి,మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఓట్టూరు రాధా కిషోర్,ప్రసన్న కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నేడు టీటీడీ ఉద్యోగుల జేఏసీచే అన్నదానం

- ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి



విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుమల శ్రీవారికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని టీటీడీ జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆదివారం (నేడు) భారీ అన్నదాన కార్యక్రమం జరగనుంది. ఈ విషయాన్ని టీటీడీ ఎస్సీ-ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు, తిరుపతి జగ్జీవన్ రామ్ భవన్ గౌరవ సలహాదారు అయిన కె.ఆంజనేయులు శనివారం తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ...గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కూడా తమ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించడం ఆనవాయితీ అని చెప్పారు. అందులో భాగంగానే ఈసారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా ఆదివారం (నేడు) ఉదయం 10గంటలకు అలిపిరి గరుడ సర్కిల్ వద్ద ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆశీర్వాదంతో ముఖ్య అతిథిగా హాజరు కావాలని తాము చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి హాజరై అన్నదానంలో పాల్గొంటారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో టీటీడీ జేఏసీ ఉద్యోగులు, ఎస్సీ-ఎస్టీ సంఘాల ప్రతినిధులు, సభ్యులు భారీగా హాజరై భక్తులకు అన్నదానం చేసి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని జేఏసీ అధ్యక్షుడు ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామ రక్ష

----- స్వచ్ఛాంధ్ర చైర్ పర్సన్ -----

విశాలాంధ్ర - గూడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఒక వరమని ఎంతో స్వచ్ఛాంధ్ర చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ అన్నారు. గూడూరు పట్టణం లోని చిల్లకూరు శేషమ్మ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సురక్ష శిబిరంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను దేవసేనమ్మ పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. రోగులకు డాక్టర్లు వైద్యసేవలు అందించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ నిపుణులైన వైద్యులు ప్రజలకు అందుబాటులో వైద్య శిబిరంలో ఉంటారని, ప్రజలందరికీ పరీక్షలు నిర్వహించి వారిలో ఏమైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే అవసరమైన వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. పేద ప్రజలందరికీ వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని, అన్నిచోట్లా శిబిరాలకు స్పందన వస్తోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వరరావు, నాయకులు రాఘవరెడ్డి, అన్నం మురళి, కోదండరామయ్య, గోపాల్ యాదవ్, సురేష్ రెడ్డి, సాయి, ఇమ్రాన్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

----- కేంద్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ -----

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోం దని అన్ని రాష్ట్రాలు వాటిని ప్రజలకు చేర్చుటలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తున్నాయని, తిరుపతి పర్యటన సందర్భంగా తన శాఖకు చెందిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చేపడుతున్న పలు అంశాలపై కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం సాయంత్రం కేంద్ర మంత్రి,ఎంపీ గురుమూర్తి, మెంబర్ రాయుడు పాల్గొనగా రాష్ట్ర అధికారులతో సంబంధిత శాఖ అంశాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో సర్వే మరియు లాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, కమిషనర్ పంచాయతీరాజ్ సూర్య కుమారి స్పెషల్ కమిషనర్ పంచా యతీ సిరి డైరెక్టర్ నరేగా చిన్న తాతయ్య డైరెక్టర్, జెసి డికె బాలాజీ, వాటర్ షెడ్స్ వెంకటరెడ్డి ఈఎన్సి పంచాయతీరాజ్ బాలు నాయక్ తదితర రాష్ట్ర అధికారులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికా రులు పాల్గొన్నారు. స్వామిత్వా కింద రాష్ట్రంలో గ్రామకంటాలు, వ్యవసాయ భూములు రీ సర్వే సమాం తరంగా చేపడుతున్నామని, 17000 గ్రామాల్లో రీసర్వే చేపట్టడం జరిగిందనీ, సుమారు 13 వేల గ్రామాల్లో ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి డ్రోన్ ఫ్లై, ఇమేజింగ్ వంటివి పూర్తి అవుతాయని, 4 వేల దాకా గ్రామాల్లో పూర్తి స్థాయిలో రీ సర్వే జరిగి హక్కు పత్రాలు అందచేసామని వాటిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు లింక్ చేయడం జరిగిందనీ సర్వే మరియు లాండ్ రికార్డ్స్ కమిషనర్ గారు మంత్రికి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ స్వామిత్వా ముఖ్య ఉద్దేశ్యం తగాదాలు లేని ఖచ్చితత్వం గల యూనిక్ ఐ.డి నంబర్‌తో ఎల్ పీ నంబర్ తో భూ ఆధార్ ద్వారా సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ కార్యాలయాలకు, బ్యాంకు, కోర్టు కు అనుసంధానం చేయనున్నామని, ప్రతి కమతానికి విశిష్ట సంఖ్య ఏర్పాటుతో ప్రపంచంలో ఎక్కడ నుండి అయిన తమ భూమి వివరాలను ప్రజలు పరిశీలించుకునే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వాటర్ షెడ్ పథకం కింద 370 ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందనీ, ఫేజ్ 1 కింద 13.62 లక్షల హెక్టార్ల లక్ష్యం నిర్దేశించుకునీ, పనులు పురోగతిలో ఉన్నాయని, వాటర్ టేబుల్ 1.5 మీ. ల నుండి 4.40 మీ. గణనీయంగా పెరిగిందనీ అధికారులు వివరించారు. వర్షపాతం తక్కువ గల ప్రాంతాలకు ఈ కార్యక్రమం ఒక వరమని మంత్రి అన్నారు. వర్షాభావ ప్రాంతాల్లో క్యాక్టస్, వంటి వాటిని పెంచేలా చర్యలు తీసుకోవాలని తద్వారా మీథేన్ ఉత్పత్తి చేయవచ్చని అన్నారు. సోదాహరణంగా భోపాల్ లో బయోగ్యాస్ ఉత్పత్తి, కంప్రెస్డ్ సి ఎన్ జి తయారీ జరిగిందనీ మంత్రి వివరించారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని వాటికి కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. నేటి కాలంలో కార్బన్ ఉద్గారాల నుండి ప్రకృతి లో విపత్కర మార్పులు జరుగుతున్నాయని, వాటిని తగ్గించాలంటే క్యాక్టస్ (బ్రహ్మ జముడు) లాంటి వాటిని పెంచడం వలన బయో గ్యాస్ ఉత్పత్తి, వాడకం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. గృహ నిర్మాణ శాఖ కింద చేపడుతున్న గృహ నిర్మాణాలు వచ్చే సంవత్సరం మార్చి 2024 నాటికి పూర్తి కావాలని సూచించారు. పంచాయితీ రాజ్ కింద ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 1140 లక్ష్యానికి గాను వచ్చే సంవత్సరం మార్చి 2024 నాటికి పూర్తి చేస్తామని ఈఎన్సి తెలిపగా నాణ్యతగా పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆధార్ సీడింగ్ 99 శాతం పైగా పూర్తి అయిందని అధికారులు తెలిపారు. అమృత్ సరోవర్ రాష్ట్ర లక్ష్యం 1950 కి గాను లక్ష్యానికి మించి 2960 పూర్తి చేశామని తెలిపారు. నరెగా సపోర్ట్ కింద మార్కెట్ డిమాండ్ ఉన్న పండ్ల మొక్కలను కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాటిని ఒక్కోక్క క్లస్టర్ ఆఫ్ విలేజెస్ గా పెంచాలని, పొదుపు సంఘాలను భాగస్వామ్యులు చేసి మంచి ఆదాయం వచ్చేలా చేయాలని సూచించగా అధికా రులు అలాగే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి ఒక బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుతో, బయో ఫర్టిలైజర్ కూడా తయారు అవుతుందని, ప్రతి పేద కుటుంబానికి ఆవులు గేదెలు ప్రభుత్వ పథకం కింద ఇవ్వగలిగితే వాటికి ఐవిఎఫ్ ద్వారా వాటి సంతానోత్పత్తి, ఆ పశు సంపద నుండి పాలు, ఫెర్టిలైజర్, బయో గ్యాస్ ఏర్పాటు తదితర సపోర్ట్ తో వారికి సంవత్సరానికి 1.5 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా ఆదాయం అందించవచ్చు అని అన్నారు. అధికారులు వివరిస్తూ పేదల జీవన ప్రమాణాలు పెంచేలా సంక్షేమ పథకాలను అనుసంధానం చేసినమలు చేస్తున్నామని తెలిపారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 7 లక్షల ఎస్ హెచ్ జి లు అందరూ ఆయుష్మాన్ భారత్ కింద కవర్ అయ్యారని తెలిసి మంత్రి సంతోషించారు. పొదుపు సం ఘాలకు సక్రమంగా తిరిగి కట్టిన వారికి సిబిల్ స్కోర్ తెలిసేలా వారికి తిరిగి ఇచ్చే రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అందించాలని సూచించగా మన రాష్ట్రంలో అదే విధంగా అమలు చేస్తున్నామని అధికారులు వివరించారు. అనంతరం కేంద్ర మంత్రిని ఎంపీ, రాష్ట్ర అధికారులు సన్మానించారు. ఈ సమీక్షలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించిన శాఖల జిల్లా అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి: నగరంలోని టిటిడి పరిపాలనా భవనం పక్కన నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. స్థానిక భవానీ నగర్ వద్ద గల టిటిడి పరిపాలనా భవనం పక్కన కాలువపై ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. పనులు ఆలస్యం చేస్తుండడం పట్ల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ మార్గంలో పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మనుషులను ఎక్కువ మందిని పెట్టి పనులు పూర్తి చేయాలని అన్నారు. నీరు ఒక పక్కగా వెళ్లేలా చేసి కాలువపై స్లాబ్ వేసే పనులు పూర్తి చేయాలన్నారు. ఈ మార్గంలో నివాసాలు ఉన్నవారు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత మంచిదన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నారా లోకేష్‌ను కలసిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను శనివారం ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇన్ ఛార్జిలు, పరిశీలకులు, పార్లమెంటు అధ్యక్షులతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు. అక్కడే ఉన్న నారా లోకేష్ ను కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. టీడీపీ విజయమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

కనకదుర్గకు ముక్కంటి సారె

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారికి శనివారం శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరపున సారె అందజేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి యేటా కనకదుర్గ అమ్మవారికి శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరపున సారె అందజేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా అమ్మవారికి సారె అందించారు. శ్రీకాళహస్తి నుంచి సారె తీసుకెళ్లిన ధర్మకర్తల మండలి సభ్యులకు, అధికారులకు కనకదుర్గ ఆలయ ఈవో కేఎస్ రామారావు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సాంప్రదాయాలతో సారె స్వీకరించారు. అదేవిధంగా సారె తీసుకెళ్లిన వారికి అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఈవో కేవీ సాగర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో అఖిలపక్ష నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గూడూరు పట్టణంలో ఉన్న సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ గూడూరు ఒకటవ, రెండో పట్టణాన్ని కలుపుతూ నిర్మాణం చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గూడూరు రైల్వే జంక్షన్ లో ఒకటో పట్టణాన్ని రెండవ పట్టణాన్ని కలుపుతూ రైల్వే ఫుట్ ఓవర్ వంతెనను ప్రజలు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ పరిధిలో సులభ్ కాంప్లెక్స్ ప్రజలకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సీపీఎం నాయకులు జోగి శివ కుమార్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇంద్ర వర్ధన్, వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో జరుగుతున్న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ సమస్యలు లోకేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట నెలబల్లి భాస్కర్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

5వ వార్డ్‌లో గడపగడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి మేల్కొలుపు వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలో అమ్మవా రిపేట సచివాలయం పరిధిలోని 5వ వార్డు లోనులి (2వ రోజు) గడప గడప కు మన ప్రభుత్వం రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే....మన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు మరియు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తనేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారులి ..అమ్మవారిపేట సచివాలయం 5వ వార్డు వార్డు పరిధి లో ఉదయం 6:30 గంటలకు ఆయన లిప్రతి గడప గడపకు లి తిరుగుతూలి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి గారు పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ నారీ శేఖర్ నాయకులు ఎల్ కోటేశ్వరరావు ఓయ్ చైర్మన్ శాతరాశి బాలయ్య కౌన్సిలర్ మాడ జానకిరామ్ మురళీకృష్ణ వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

27న శ్రీకాళహస్తికి నారా భువనేశ్వరి రాక

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 27వ తేదీ శుక్రవారం శ్రీకాళహస్తికి రానున్నట్లు ఇక్కడి టీడీపీ శ్రేణులకు సమాచారం అందింది. ఇందులో భాగంగా నారా భువనేశ్వరి శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకోనున్నారు. నారా భువనేశ్వరి శ్రీకాళహస్తి పర్యటన సమాచారం అందినా... ఇంకా అధికారికంగా ఖరారు కావాల్సి ఉందని టీడీపీ శ్రేణులు తెలిపాయి.

అమర వీరులకు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - సోమల : సోమల మండల కేంద్రంలో అమరవీరుల దినోత్సవం ను పురస్కరించుకుని ఎస్.ఐ. నరసింహులు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు అమర వీరులను స్మరించుకొంటు ఘనంగా నివాళులర్పించారు.

దుర్గాదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ శనివారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు దసరా ఉత్సవాల్లో భాగంగా కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు బోయకొండ చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు దుర్గాదేవి అలంకరణకు ఉభయదారులుగా సుగుణ వేణుగోపాల్ రెడ్డి తిరుపతి ప్రమీల అయ్యప్ప ములభాగల్ ప్రగతి రామిరెడ్డి మదనపల్లి లలితమ్మ వెంకటరమణా పుంగనూరు పద్మావతి రెడ్డి ప్రకాష్ చౌడేపల్లి జ్యోతి అమ్మ తిరుపతి కృష్ణవేణి రామచంద్రయ్య సోమల భారతి గురుశంకర్ మదనపల్లి ఉభయ దారులుగా పూజలో పాల్గొన్నారు ఆల్ ఈవో చంద్రమౌళి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఉబయదారులకు సెలవుతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ ముత్యాలమ్మ

విశాలాంధ్ర - చిల్లకూరు : తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు శనివారం ప్రత్యేక నెమలి ఈకల అలంకారంలో భక్తులకు కనువిందు గా దర్శనమిచ్చారు.

ఇదే స్ఫూర్తితో మోహన్ మంత్ర 2024ని జాతీయ పండుగలా నిర్వహించుకుందాం

-ఉపకులపతి నాగరాజ్ రామారావు

విశాలాంధ్ర - చంద్రగిరి: చిన్న చిన్న పొరపాట్లు సరిదిద్దుకొని మోహన్ మంత్ర 2024 ను జాతీయ పండుగలా నిర్వహించుకుందామని మోహన్ బాబు విశ్వవిద్యాలయ (యంబియు) ఉపకులపతి నాగరాజ్ రామారావు తెలిపారు. ఎంబియులో మూడు రోజులు పాటు జరిగిన మోహన మంత్ర కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఉపకులపతి నాగరాజ్ రామారావు అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంతటి బృహత్కర కార్యక్రమం నిర్వహించటం గొప్ప కాదని, అందుకు ఇలాంటి చక్కటి వాతావరణం కల్పించిన యంబియు ఛాన్సు లర్ మంచు మోహన్ బాబు, ప్రొ చాన్సులర్ మంచు విష్ణులకు అందరి తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మోహన్ మంత్ర 2023 కార్యక్రమ విజయానికి కృషి చేసిన అధ్యాపకులు విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ మోహన్ మంత్ర 2023 కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ హర్షిత్ బసర్ మాట్లాడుతూ చాన్సులర్ మోహన్ బాబు, ప్రొ చాన్సులర్ మంచు విష్ణు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించి విజయవంతం గా ముగించామని, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సారథి, ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ సతీష్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు, మహిళా సంబంధిత ఫిర్యాదులకు

మొదటి ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలి: ఎస్పీ



విశాలాంధ్ర- భాకరాపేట : వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం నాడు జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి తిరుపతి జిల్లా లోని భాకరాపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఇన్చార్జి ఎస్ఐ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నందు పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేసి, సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ మహిళా సంభందిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు.భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధి గుండా ఎక్కువగా హైవే రహదారుల నిర్మాణం జరుగుతున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్ లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలన్నారు.భాకరాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా శేషాచలం అటవీ ప్రాంతం ఉన్నందున తిరుపతి-మదనపల్లి జాతీయ రహదారి, ఇతర గ్రామీణ మార్గాలపై ఆకస్మికంగా వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాన్ని అరికడుతూ, అలాగే హైవే పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రహదారి యందు తిరుగుతూ నేరాలు జరగకుండా నివారించాలన్నారు.స్టేషన్ పరిధిలో గల కేడీలు, బీసీలు,డీసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నివారణ చేయుటకు బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలన్నారు. ముఖ్య ంగా బహిరంగ ప్రదేశాల యందు మద్యపానం సేవించకుండా అరికట్టడానికి ప్రత్యేక భద్రతా దళాలతో పెట్రోలింగ్ చేస్తూ, తిరు పతి-మదనపల్లి జాతీయ రహదారిపై నిరంతరం గస్తీ కాచుటకు బ్లూ బీట్ సిస్టంను బలోపేతం చేసి, మరింత సమర్థవంతంగా పనిచేసి నేర నివారణ చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్యగా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి, వారితో మాట్లాడి, వారిని రాజీ చేయించి, ఎటువంటి నేరం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్న అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో అలసత్వం ప్రదర్శించకుండా,ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విధుల యందు మానవతా దృక్పథంతో నిక్కచ్చిగా ఉండి, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చి ఫిర్యాదిదారులకు భరోసా ను కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల మహిళా సంరక్షణ కార్యదర్శుల పనితీరుని సమీక్షించిన పిమ్మట వారితో మాట్లాడుతూ నేటి సమాజంలో గృహ నిర్బంధ మహిళ సంబంధిత విషయాలను, బాలికలు ఎదుర్కొ ంటున్న ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు పోక్సో చట్టం వంటి విషయాల గురించి సంబంధిత విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలల యందు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యవంతులను చేసి, కళాశాల, పాఠశాలల్లో బాలికల పట్ల ఉపాధ్యాయుల అసభ్య ప్రవర్తన గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకొని ఏదేని అనుకోని సంఘటనలు జరిగి ఉంటే తమ ఎస్.హెచ్.ఓ. కి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి డిఎస్పి యశ్వంత్, సిఐలు చంద్రశేఖర్ పిళ్ళై డి.సి.ఆర్.బి, సురేంద్ర రెడ్డి భాకరాపేట సర్కిల్, ఇంచార్జ్ ఎస్సై ఈశ్వరయ్య, భాకరాపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యప్రభపై సర్వాంతర్యామి

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజు శనివారం ఉదయం శ్రీ మలయ ప్పస్వా మివారు సూర్యప్రభ వాహనంపై భక్తులను కటాక్షిం చారు. వాహనం ముందు గజరాజులు రాజసంతో నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవా యిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా విచ్చేసిన భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.సూర్యుడు సకలరోగ నివారకుడు ,ఆరోగ్య కారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైత న్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శి స్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్స ం తాన సంపదలు, ఆయురా రోగ్యాలు సిద్ధిస్తాయి. ఈ కార్య క్రమంలో శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసి ంహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

శ్రీహరికోటలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : షార్ కేఎల్‌సి కాలనీలో గల శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కళ్యాణం వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూ రుపేట మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు . ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మున్సిపల్ చైర్మన్ ను శాలువా పూలమాలతో సత్కరించి .కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు గోవింద్‌రెడ్డి ,కృష్ణారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,వినోద్ రెడ్డి, రవి, శ్రీను, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వేద పండితుల మంత్రో చ్చరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. అంతకు ముందే స్వామి, అమ్మవార్లను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలం కరించి, రంగురంగుల పూలతో అలంకరించిన వేదిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం, కంకణ ధారణ రక్షాబంధన్ , పాదప క్షాళన, జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య వేద పండితులు కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు. అనంతరం తలంబ్రాలు ఘట్టం నిర్వహించారు. కళ్యాణ పీటల మీద భక్తులు కూర్చున్నారు. చుట్టుపక్కల కాలనీలో చెందిన ప్రజలు అత్యధిక సంఖ్య లో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించి పోయారు. భక్తులతో సందడిగా కిటకిటలాడింది. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను, అన్నదాన ప్రసాద వితరణ చేశారు.

కలత్తూరులో వైభవంగా వెంకన్నకు అభిషేకం



విశాలాంధ్ర -వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం, కలత్తూరు గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీదేవీ భూ దేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం నందు.శోభకృత్ నామ సంవ త్సరము, దక్షనాయణం, శరదృతువు, అశ్వ యూజ మాసం,శుక్ల పక్షం,సప్తమి తిథి, పూర్వషాడ నక్షత్రం, స్థిర వాసరే శని వారసందర్భంగా శుభ సమయం న ఆలయ అర్చకులు మోహనా చార్యులుచే, పూర్వపు ఆలయ పాలక మండలి చైర్మన్ చక్కెరల సుప్రజ -గురవయ్య దంపతులు ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, గ్రామ ప్రజల సమక్షంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి అభిషేకంను వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ ప్ర త్యేక శనివారం అభిషేకం కు ఓడూరు పట్టాభి రెడ్డి కుటుంబ సభ్యులు, సి ఎల్ ఎన్ పల్లి ఎన్నం విజయ్ భాస్కర్,పద్మావతి పురం కొప్పాల వీరాస్వామి,గుత్తి త్యాగరాజు,ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వేముల నాగార్జున, స్వచ్ఛత్ ఫౌండేషన్ అధ్యక్షులు మావుడూరి మోహన్ రావు,గ్రా మస్థులు ,స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు గోత్ర నామాలతో అర్చన చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయమ ర్యాదలు అందించారు.ఈ గ్రామ ఉత్సవ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు పాల్గొని, స్వామి వారి కృప కు పాత్రులు కావాలని పూర్వపు ఆలయ చైర్మన్ చక్కెరల సుప్రజ కోరారు.

25న రవిశంకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ...?

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆర్డీవోగా నియమింపబడిన రవిశంకర్ రెడ్డి ఈ నెల 25వ తేదీ బాధ్యతలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కడవ జిల్లా భూసేకరణ విభాగం స్పెషల్ కలెక్టరు వద్ద పీఏ పని చేస్తున్న రవిశంకర్ రెడ్డిని శ్రీకాళహస్తి ఆర్డీవోగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. రవిశంకర్ రెడ్డి కడపలో తన విధుల నుంచి ఇంకా రిలీవ్ కాలేదు. కడపలో కలెక్టరు అందుబాటులో లేకపోవడంతో రవిశంకర్ రెడ్డి రిలీవ్ కాలేదని తెలిసింది. ఇక వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉన్నందున 25వ తేదీ రవిశంకర్ రెడ్డి శ్రీకాళహస్తికి వచ్చి విధుల్లో చేరవచ్చని తెలిసింది.

తుమ్మలగుంటలో... సూర్యునిపై శ్రీనివాసుడి ప్రకాశం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మో త్సవాల్లో ఏడో రోజైన శనివారం ఉదయం శ్రీనివాసుడు సూర్యప్రభ వాహనంపై గోవర్ధనగిరిదారుని అలంకరణలో ప్రకాశించారు. ఉదయం 7.00 గంటల నుండి స్వామి వారు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. సరిగ్గా 7.45 గంటలకు స్వామి వారిపై సూర్యకిరణాలు పడటంతో ఆలయ అర్చకులు హారతులు ఇవ్వగా భక్తుల గోవిందనామ స్మరణలతో హారతులు అందించారు. వాహనసేవ ముందు అశ్వాలు, వృషభాలు ఠీవిగా నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి సూర్య ప్రభ ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి సూర్యునిపై అధిరోహించిన అనంతతేజో మూర్తిని భక్తులు దర్శించుకున్నారు. రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీవారు భక్తులను కటాక్షించారు. సూర్య ప్రభ, చంద్ర ప్రభ వాహన సేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. నేడు కల్యాణ వెంకన్న రథోత్సవం... శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మో త్సవాల్లో ఎనిమిదో రోజైన ఆదివారం రథోత్సవం వైభవంగా జరుగ నుంది. ఉదయం 6.00 గంటలకు స్వామి వారు రథారోహణం చేసి మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు.అనంతరం రాత్రి 7 గంటలనుంచిఅశ్వ వాహనంపై భక్తులను శ్రీవారు కటాక్షించనున్నారు.

భారతీయ సమాజానికి మూలం వేదం

- ఆచార్య క్రిష్ణమూర్తి

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్:వేద విజ్ఞానం వేలాది సంవత్సరాలుగా భారతీయ సమాజానికి దశ- దిశ నిర్దేశం చేస్తుందని జాతీయ సంస్కృ త విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య క్రిష్ణమూర్తి తెలిపారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మో త్సవాల సందర్భంగా తిరుమల నాసీరా జనం వేదికపై జరుగుతున్న శ్రీనివాస వేద విద్వత్ సదస్సులో శని వారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, భారతదేశంలో వేల సంవత్సరాల నుండి వేద విజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేదం లేని భారతీయ సమాజాన్ని ఊహించల ేమన్నారు. వేద ప్రామాణికంగా నడు చుకుంటే నైతిక విలువలతో కూడ ిన జీవనం అలవడుతుందని చెప్పారు.వేదం అజ్ఞానంలో ఉండే మాన వుడిని విజ్ఞానం వైపు నడిపిం చడంతో పాటు సంస్కారం అందించి, సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. సమాజ ధర్మాలు, గృహస్థ ధర్మాలు, విజ్ఞానం, ఆధునిక సమాజానికి వేదాలు ఏ విధంగా ఉపయోగ పడుతు ందో వివరించారు . ఈ కార్యక్రమంలో ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డా.ఆకెళ్ల విభీష ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రపంచమంతటా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా కుటుంబంతో జరుపుకునే పండుగకు కూడా అందుబాటులో లేకుండా ప్రజల కోసం జీవించి ప్రాణాలను పణ ంగా పెట్టి మరణిస్తున్న పోలీసులకు వారి త్యాగాన్ని గుర్తించి మనం ప్రతి ఏటా అక్టోబర్ 21 న పోలీసుల అమరవీరుల దినోత్సవం జరుపు కుంటున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు డిప్యూటీ సీఎం కె నారాయణ స్వామి అన్నారు.శనివారం ఉదయం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో జరిగిన పోలీసుల అమరవీరుల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ సి.ఎం , అతిధులుగా జిల్లా కలెక్టర్ కె. వెంకరమణ రెడ్డి, నగరపాలక కమిషనర్ హరిత , తుడ చైర్మన్ మోహిత్ పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమర వీరులకు నివాళులర్పించి ప్రసంగిం చారు.ఉపముఖ్యమంత్రి కె.నారా యణ స్వామి మాట్లాడుతూ మన అందరి కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించు కోవడం మన విధి అని దేశం కోసం త్రుణ పాయంగా పోలీసులు ప్రాణాల నర్పిస్తు న్నారని, సమాజ శ్రేయస్సు కోసం శాంతియుతంగా పోరాడున్న పోలీసుల త్యాగాలను మనం గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనమందరం స్మరించు కోవడం అనేది మనం ఇచ్చే గౌరవం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ఆరోగ్య భద్ర తకు పెద్దపీట వేస్తున్నదని , విధినిర్వహణలో మరణించిన వారికి అం దించే పరిహారం, కారుణ్య నియామకం అమలు చేస్తున్నదని , దీనికి తోడుగా హోంగార్డుల సంక్షేమం కోసం ప్రమాదాల్లో మరణించిన వారికి 10 లక్షలు, సర్వీస్ లో ఉన్న హోంగార్డులు సహజంగా మరణించినా 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం అందిస్తూ అండగా ఉందన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధినిర్వహణలో కుటుం బాలను సైతం ప్రక్కనబెట్టి నిరంతరం దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారిని స్మరించుకోవడం అనేది ఒక గొప్ప కార్యక్రమం , ఒక యజ్ఞంగా బావిస్తున్నాను అన్నా రు. అమరవీరుల దినోత్సవం లో మనం భాగస్వామ్యులు కావడం , స్మరించుకోవడం , వారికి సంతాపం తెలుపడం మన విధి అన్నారు .జిల్లా ఎస్ పి పరమేశ్వర రెడ్డి స్వాగత ఉపన్యాసం లో మాట్లాడుతూ దేశంలో పోలీసు అమరవీరుల తమ విధి నిర్వహణలో దేశ భద్రత కోసం పగలనక రాత్రనక శాంతిభద్రతల నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన వారికి ప్రతి ఏటా అక్టోబర్ 21 న వారి త్యాగాన్ని స్మరించుకోవడం మనం దరి కర్తవ్యం అన్నారు. 1959 అక్టోబర్ 21న కరణ్ సింగ్ నేతృ త్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దులలో విధులు నిర్వహిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిం చడంలో సి. ఆర్. పి. ఎఫ్. దళం దీటుగా ఎదురొడ్డి పోరాడి 10 మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారని, రక్తంతో తడిసిన నీటి బుగ్గ ప్రాంతం నేడు పవిత్ర స్థలంగా రూపుదిద్దుకున్నదని అన్నారు. ప్రతి ఏడాది అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. మనదేశంలో 2022 సెప్టెంబర్ మాసం నుండి ఈ ఏడా ది ఆగస్టు వరకు 188 మంది, మన రాష్ట్రంలో 6 మంది అసు వులు బాశారు అన్నారు. జిల్లాలో అమరులైన 5 పోలీస్ కుటుం బాల ను ఆదుకోవడం, వారి సంక్షేమం లక్ష్యంగానూ, నిరంతర విధి నిర్వహణ పోలీస్ లకు అండగా వుంటూ, స్నేహపూర్వక పోలీస్ గా ప్రజల శాంతి భద్రతల రక్షణలో భాగస్వాములుగా వుంటామని మాట యిస్తున్నామని తెలిపారు.అడిషనల్ ఎస్పీ వెంకట్రావు దేశవ్యా ప్తంగా అమరులైన 188 మంది పోలీసుల పేర్లను చదువుతూ వారిని స్మరిస్తూ, ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అశువులు బాసిన పోలీస్ కుటుంబాలతో సహా అందరూ అమర వీరుల స్థూపం వద్ద పూలు సమర్పించి ఘన నివాళులర్పించి, రెండు నిముషాల మౌనం పాటించారు.కార్యక్రమ ప్రారంభంలో పోలీస్ వందనం స్వీకరించిన ముఖ్య అతిథి డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్, ఎస్ పి లు. అనతరం జిల్లా ఎస్ పి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత , తుడ చైర్మన్ మోహిత్ రెడ్డి ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో అతిధులు జిల్లా అధికారులు పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద నివాలర్పించి , జిల్లా అమర వీరుల సన్మానంలో పాల్గొన్నారు.జిల్లాలో అమరులైన మహమ్మద్ రఫీ, వీరాంజనేయులు, మోహన్, రమేష్ నాయక్ , సురేష్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పలకరించి అత్యంత గౌరవం కల్పిస్తూ ప్రజాప్రతినిధుల ప్రక్కన కూర్చే బెట్టి, వారి కుటుంబ సభ్యులను సత్కరించారు.

మహిళల సుస్థిర జీవనోపాధి కోసమే 'మెప్మా అర్బన్ మార్కెట్'

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: మహిళల సుస్థిర జీవనోపాధి కోసమే 'మెప్మా అర్బన్ మార్కెట్' ప్రారంభించినట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు రమేష్‌బాబు, వైసీపీ మహిళా నేత బియ్యపు పవిత్రారెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు, బియ్యపు పవిత్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పట్టణ స్వయం సహా యక సంఘ మహిళలకు సుస్థిర జీవనోపా ధులు కల్పించి తద్వారా మహిళలకు ఆర్థిక సాధికారతను సాధించే దిశగా మెప్మా సంస్థ వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిం దన్నారు. ఇందులో భాగంగా మెప్మా సభ్యులు తయారు చేసిన వస్తు వులు అమ్మకాలు, ప్రదర్శన ద్వారా అర్బన్ మార్కెట్ ప్రారంభించా మన్నారు. శ్రీకాళ హస్తి పట్టణం నందు పొన్నాలమ్మ గుడి సంత దగ్గర ఆహా క్యాం టీన్లు, అర్బన్ మార్కెట్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా ప్రభు త్వ ఆస్పత్రి, ముక్కంటి ఆలయం, బస్ స్టాండ్ వద్ద ప్రజలకు శుచి రుచికరమైన భోజనాన్ని అందుబాటు ధరలలో విక్రయించడానికి ఆహా క్యాంటీన్లను ప్రారంభించార్నారు. ఈ అవ కాశం ప్రజలు విని యోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్ర"మంలో మార్కెట్ యార్డు చైర్మన్ మధురెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ ఎన్. ప్రసాద్, డీఎంసీ జయరామ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ కె.స్వాతి, అమ్మాజీ, మెప్మారిసోర్స్‌పర్సన్లు,స్వయంసహాయకసంఘంసభ్యులుపాల్గొన్నారు.

దుర్గాదేవి కలంకారీ చిత్రపటం బహూకరణ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబం ధంగా శ్రీకాళహస్తిలో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి శనివారం శ్రీకృష్ణ కలంకారీ అధినేత పి.రమేష్ దుర్గాదేవి కలంకారీ చిత్రప టాన్ని బహూకరించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ కలంకారీ చిత్రపటం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిరెడ్డి, కంఠా ఉదయ్ కుమార్, చింతామణి యానాది, బాల్ శెట్టి నరసింహులు, బాలా గౌడ్, ఆలయ అర్చకులు పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - తిరుపతి : రెండు రోజుల పర్యటన నిమిత్తం శని వారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌ.అబ్దుల్ నజీర్ వారికి ఘనస్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, ఎస్. పి పరమేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్.పి. కులశేఖర్ , ఆర్ డి ఓ కనక నరసా రెడ్డి, డిప్యూటీ కలెక్టర్‌లు భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, డి ఎస్ పి భవ్య , స్వాగతం పలుకగా విమానాశ్రయంలో ఏర్పాట్లను రెవెన్యూ , పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ రోడ్డు మార్గాన తిరుమల బయలుదేరి వెళ్ళారు. నేటి రాత్రి తిరుమలలో బస చేసి , తేది.22 న ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని మధ్యాహ్నం 12 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని బెంగళూరు వెళ్లనున్నారు.

శ్రీసిటీ శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకగా వార్షిక ఉత్సవాలు

విశాలాంధ్ర -వరదయ్యపాలెం: శ్రీసిటీలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ వార్షిక ఉత్సవాలు శనివారం అత్యంత వేడు కగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, శ్రీమద్భాగవత పారాయణ ప్రతిధ్వనులతో ఆలయ పరిసరాలు మారు మ్రోగాయి. పరి శ్రమల ఉద్యోగులు, ట్రిపుల్ ఐటీ, క్రియా యూనివర్సిటీ విద్యా ర్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సాహంగా ఈ ఉత్స వాల్లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం వేదపండితుల సంకల్పం, కలశపూజ, పుణ్యాహవచనం, వేదపారా య ణం కార్యక్ర మాలతో వార్షిక ఉత్సవాలు మొదలయ్యాయి. శనివారం తెల్లవారు జామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విష్ణు సహస్రనామ పఠనం, గణపతి హెూ మం, నవగ్రహ హెూమం, సుదర్శ న హెూమం తదితర పూజలు నిర్వ హించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరె క్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హెూ మం నిర్వహించి పూజా కార్యక్ర మాల్లో పాల్గొ న్నారు.వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19 నుంచి ఆలయ ప్రాంగణంలో భాగవత సప్తాహం కొనసాగుతోంది. ఇందులో స్థానిక భాగవత భక్త సమాజం సభ్యులు భక్తి శ్రద్ధలతో శ్లోకాలు పఠిస్తూ శ్రీమద్భాగవత పారాయణం చేశారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయ వార్షిక ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామస్తులు ఆల యాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. స్వామివారి దర్శనం, వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులందరికీ తీర్థ, అన్నప్ర సాదాలు అందచేశారు.

మహా లక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ఏకవీరశివ ఫౌండేషన్ వ్యవస్థా పకులు ప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ ముత్యాలమ్మ వారిని శ్రీ లక్ష్మీదేవి అవతారంలో విశేషంగా అలంకరణ చేశారు మండలంలోని కొత్త కండ్రిగ, మిట్ట కండ్రిగ పంచాయతీలలో అమ్మవారిని చెక్కల భజనలు కోలాటాలు పిల్లంగట్లు డబ్బులు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపు కార్యక్ర మాన్ని నిర్వహించారు భక్తుల కు ఏకవీర సేవ ఫౌండేషన్ ప్రతినిధులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ క్రమంలోనే శ్రీ మహాలక్ష్మి అవతార విశిష్టతను భక్తులకు ప్రతాప్ స్వామి వివరించారు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో కలశపూజ

విశాలాంధ్ర - చిల్లకూరు : శరన్నవరాత్రి వేడుకలలో బాగంగా తూర్పు కనుపూరు శ్రీ ముత్యాలమ్మ దేవస్థానంలో ప్రత్యేక కలశపూజ కార్యక్రమం, శనివారంపూజారుల ద్వారా నిర్వహించడం జరిగింది అని ఆలయ కార్యనిర్వహణాధికారి కొమ్మలపూడి నవీన్ కుమార్ తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏడవ రోజు సరస్వతీ దేవి అలంకారంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలు గా చెన్నైకి చెందిన పొన్నలూరు రామచంద్రారెడ్డి దంపతులు వ్యవహరిం చారని ఆలయ దర్మకర్తల మండలి ఛైర్మన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. దర్మకర్త బల్లవోలు చిన్నబ్బాయి చంద్రారెడ్డి, మాజీ ఛైర్మన్ సింహాద్రి మనోహర్, అదిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనసేవలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన శనివారం ఉదయం సూర్యప్రభ వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 15 కళాబృందాల్లో 408 మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు.మహారాష్ట్ర ముంబైకి చెందిన డాక్టర్ అనురాధ బృందం లవని అనే జానపద కళారూపాన్ని, సేలంకు చెందిన కలైవాణి బృందం కొట్టారవాయ్ అనే జానపద కళారూపాన్ని ప్రదర్శించి కనువిందు చేశారు. బెంగళూరుకు చెందిన ఇందూ బృందం శ్రీ కృష్ణావతార వైభవ లీలా విశేషాలను నృత్య రూప ంలో ప్రదర్శించి భక్తులను తన్మయులను చేశారు.తిరుపతి శ్రీవేంక టేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులు, తిరుపతికి చెందిన సుకన్య బృందం సూర్యప్రభ వాహన నృత్యంతో అలరించారు. బెంగళూరుకు చెందిన శివాణి బృందం కంసాలి నృత్యం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన శోభాకుమారి బుట్ట నృత్యంతో పరవసింప చేశారు. అనంతపురంకు చెందిన నాగ వర్షిణి బృందం శ్రీనివాస సంకీర్తనా నృత్య రూపకాన్ని నయనానందకరంగా ప్రదర్శించి కనువిందు చేశారు. భీమవరం కు చెందిన కేశవ కుమార్, తిరుమలకు చెందిన ఉద్యోగుల బృందం కోలాటం ప్రదర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా కు చెందిన వాసు బృందం ముని కన్యల నృత్యం, కడపకు చెందిన కూచిపూడి నృత్యంతో కనువిందు చేశారు.

ఘనంగా 9వ బెటాలియన్‌లో పోలీస్ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర - వెంకటగిరి : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తొమ్మిదవ పటాలమునందు ఈరోజు దేశ సేవలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు ఘన మైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గోవిందరాజు కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ వెంకటగిరి హాజరైనారు మరియు ఈ కార్యక్రమం నందు అడిషనల్ కమాండెంట్ శ్రీ.ఎం.అరుణ్ బోస్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ ఆనంద్ కన్నాగ మరియు 9వ పటాలము నందు 1994లో ఎలక్షన్ విధులు నిర్వహిస్తున్న సమయంలో బాంబ్ బ్లాస్ట్ లో చనిపోయి నటువంటి 9 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై వారికి ఘనమైన నివాళులు అర్పిం చారు మరియు ఈ కార్యక్రమం నందు పట్టాలకు అధికారులు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళు లు మరియు స్మృతి పరేడ్తో వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది

ఆర్.ఎస్. బ్రదర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని ఆర్.ఎస్. బ్రదర్స్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా అక్టోబర్ 20వ తేదీన పెద్ద యెత్తున వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ సినీతార కుమారి అను పమ పరమేశ్వరన్ ఈ వేడుకలకు శు భారంభం చేశారు. వీటిలో భాగంగా ఆర్.ఎస్. బ్రదర్స్ అద్భు తమైన ఆఫర్లను ప్రకటించింది. రూ. 1000 విలువ చేసే ప్రతి కొనుగోలుపై ప్రతివారికీ ఎంత"గానో ఉపయోగపడే బహుమ తులను ఆర్.ఎస్. బ్రదర్స్ తిరుపతి వారు అప్పటికప్పుడు అందించటం విశేషం. అంతేకాకుండా ఎస్ బి ఐ కార్డ్ పై 5 శాతం క్యాష్ బ్యాక్ లభిస్తాయని తెలిపారు. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ నుంచి రామానుజన్ సర్కిల్ (బ్లిస్ సర్కిల్) వరకు సరికొత్త రోడ్డు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు కూడా లేకుండా ఆర్.ఎస్.బ్రదర్స్ వద్ద విశాలమైన పార్కింగ్ సదుపా యం ఉన్నందున కొనుగోలుదారులకు ఎలాంటి సమస్యలూ ఉండవని ఈ అవకాశాన్ని తిరుపతి వస్త్రప్రియులు సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాకుండా కనీవినీ ఎరుగని ఈ ఘనవిజయానికి వినియోగదారులే కారకులని, ఈ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని అద్భు తమైన ఆఫర్లు పొందాలని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ, తమ షోరూంలో శారీస్ వేర్, మెన్స్వేర్, లేడీస్ వెస్ట్రన్ వేర్, కిడ్స్ వేర్, చూడీదార్స్, లెహంగాస్, లెగ్గింగ్స్, గౌన్లు, బ్రాండెడ్ లేడీస్ వేర్ లేటెస్ట్ ట్రెండ్ అనుగుణమైన మరియు దసరా-దీపావళి, పెళ్ళిళ్ళ సీజన్ సందర్భంగా ప్రతిరోజూ అద్భుతమైన కలెక్షన్లు అతితక్కువ ధరలకే లభిస్తాయని వివరించారు.

గంగిరెడ్డిపల్లిలోజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని గంగిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ పీలం భారతి ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి పాల్గొన్నారు ఈకార్యక్రమానికి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు విశేషంగా తరలి వచ్చారు ఈసందర్భంగా ఎంపిపి ఏవి బ్రహ్మానందం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా భావిస్తున్నారని అందుకోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలు విశేషంగా తరలి వస్తున్నారని తెలిపారు గత ప్రభు త్వాలు ప్రజలఆరోగ్య పరిరక్షణ చర్యలు ఏనాడూ చేపట్టలేదని గ్రామీణ స్థాయిలో ఉండే సామాన్య ప్రజలకు వచ్చే పలు రకాల జబ్బులకు సరైన వైద్యం అందకపోవడంతో అనేక ఇబ్బందులు పడేవ రన్నారు. ఈ విషయం గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాం తాల్లో ప్రతి పేదవాడికి ఆరోగ్యంగా ఉండేవిదంగా చేయాలనే ఉద్దేశ్యంతోనే పేదవారికి ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఖర్చు చేసి వైద్య సేవలు చేయలేని నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారు. అనంతరం వైఎస్ ఆర్ సీపీ నాయకులు వల్లేటి భానుకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం అండగా నిలుస్తున్నారని కొనియాడారు అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు రక్త పరీక్షలు, షుగర్, బిపి, కంటి పరీక్షలు చేయడం జరిగింది. దాదాపుగా 250 మందికి పైగా ఉచితంగా పరీక్షలు చేసి, మందులు కంటి అద్దాలు అందజేశారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ పీలం భారతి, ఎంపిటిసి గొబ్బిళ్ళ మునేంద్రబాబు ,నడవ లూరు సర్పంచ్ గణపతి రెడ్డి ఎంపిడిఓ శ్రీనివాసులు ఐసిడిఎస్ సూపర్ వైజర్ రేవతి, సెక్రటరీలు పద్మారాణి, శ్రీకాంత్ సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, ఏఎన్ఎం లు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు, వైస్సార్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ సభ్యుల ఎన్నికలకొరకు నోటీసు

(22(1)వ నియమము చూడును) మరియు 22(4) ఎఎ నియమము చూడును)

రిజిష్టరు నెం. AMC/CTR/DCO/98/1

రిజిష్టరు ఆఫీసు:.SBMADCOOPMT Society Ltd.

1. సంఘము పేరు: శ్రీ బాలాజి పరస్పర సహకార జిల్లా కోఆపరేటివ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు సొసైటి లిమిటెడ్, తిరుపతి.

2. ఎన్నుకొనవలసిన డైరెక్టర్ల సంఖ్య -3
   - ఎ). రిజర్వు చేయబడిన స్థానముల సంఖ్య
   - బి). వర్కర్ మెంబర్ డైరెక్టర్లు - 2
   - సి). నాన్ వర్కర్ మెంబర్ డైరెక్టర్ -1

3). పోలింగ్ జరుగు ప్రదేశము :సొసైటీ కార్యాలయము, తిరుపతి.
తేది: 07.11.2023 ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు.

4). నామినేషన్ పత్రాలు సమర్పించవలసిన
   - ఎ). తేది :05.11.2023
   - బి). స్థలం : సొసైటీ కార్యాలయము
   - సి). వేళలు : ఉ॥ 10.00 గం ॥ నుండి సా॥ 12.00గం॥ల వరకు.
   - డి). నామినేషన్‌కు నిర్దేశించిన ఫీజు వివరాలు:
     - 1). షెడ్యూలు కులాలు: రూ. 500/-
     - 2). షెడ్యూలు తెగలు రూ. 500/-
     - 3). వెనకబడిన తరగతులు రూ. 1500/-
     - 4. ఇతరులురూ. 2000/-

5). నామినేషన్ పత్రము పరిశీలన జరుగు
తేది :05.11.2023
సమయం: 12.00 గం॥ నుండి 1.00 గం॥ వరకు
స్థలం :సొసైటీ కార్యాలయము.

6). వ్యాలిడ్ నామినేషన్ పత్రములు జాబితా ప్రచురణ
తేది: 05.11.2023.
సమయం: 12.00 గం॥ నుండి 1.00 గం॥ వరకు
స్థలం : సొసైటీ కార్యాలయము.

7). నామినేషన్ పత్రముల ఉపసంహరణ తేది :05.11.2023.
సమయం: 1.00 గం॥ నుండి 2.00 గం॥ వరకు
స్థలం : సొసైటీ కార్యాలయము.

8). ఎన్నికల అధికారి పోలింగ్ ఫలితములు ప్రకటించు తేది : 07.11.2023.
సమయం: 12.00 గం॥ల పైన లెక్కించి పూర్తయిన తరువాత ఫలితము ప్రకటించబడును.
స్థలం : సొసైటీ కార్యాలయము.

9). సంఘము కమిటీ సభ్యులు (భర్తీ కాబడని రిజర్వు స్థానములకు) కోఆప్షన్ మరియు కార్యనిర్వాహక సభ్యుల ఎన్నిక.

గమనిక: వ్యాలిడ్ నామినేషన్ ఉపసంహరణ అనంతరం ఎన్నుకోబడవలసిన సంఖ్యకు సమానంగా లేక తక్కువగా యున్నచో ఎన్నికల ఫలితములను, ఎన్నికల నామినేషన్ పత్రములు ఉపసంహరణ తేది, సమయం, స్థలము నందు ఒక గంట పిదప ప్రకటించబడును.

తేది: 22.10.2023.
స్థలం: తిరుపతి.

సం/- జి.ఎం. మునిరత్నం,
ఎన్నికల అధికారి.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

బీసీవై పార్టీ ఎన్నికల గుర్తు చెరుకు రైతు గుర్తు

విశాలాంధ్ర - పుంగనూరు: బడుగు బలహీన వర్గాలే ప్రధానంగా రైతే రాజు అనే నినాదంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా బి రామచంద్ర యాదవ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బిసివై పార్టీ కి భారత ఎన్నికల సంఘం చెరుకు రైతు గుర్తుని కేటాయించడం జరిగింది అందులో భాగంగా బిసి వై పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ గత వారం రోజులుగా తన సునంద నిలయంలో దసరా మహోత్సవంలో భాగంగా జరుగుతున్న యాగాలు యజ్ఞలు ప్రత్యేక పూజల నడుమ అనేకమంది పూజారుల సమక్షంలో తన పార్టీ ఎన్నికల గుర్తు చెరుకు రైతు గుర్తును ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా బీసీవై పార్టీ చేస్తున్న పోరాటాన్ని చూసి భారత ఎన్నికల సంఘం ప్రజలకు రైతులకు చేరువ అయ్యే చెరుకు రైతు ఎన్నికల గుర్తును కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు పార్టీ స్థాపించిన నాలుగు నెలల కాలంలోనే మా పార్టీకి ఎన్నికల గుర్తును కేటాయించిన భారత ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు పార్టీ విధి విధానాలు పార్టీ నాయకులతో చర్చించి రాబోయే రోజుల్లో అతివేగంగా పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేయాలని ఆ ప్రాంతానికి చెందిన మా పార్టీ వారు కోరడం జరిగిందని అతి త్వరలోనే తెలంగాణలోని పార్టీ శ్రేణులతో సమావేశమై నిర్ణయం తీసుకొని పోటీ చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈనెల 25న తెలంగాణ రాష్ట్రం నందు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా మన రాష్ట్రంలో అతి త్వరలోనే జిల్లా ఇన్చార్జిలను నియోజవర్గ ఇన్చార్జిల్లు నియమించి పార్టీ కోసం పనిచేయాలని సూచించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో జరుగుతున్నప్రభుత్వ వ్యతిరేక విధానాలను వైయస్సార్ పార్టీ బడుగు బలహీన వర్గాల పై చేస్తున్న దాడులను రైతుల మేడకు ఉరితాడే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న బోరులకు మీటర్లు అనే వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి బీసీవై పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు రానున్న 2024 ఎన్నికల నాటికి బీసీవై పార్టీ రాష్ట్రంలో అన్ని స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గా దేవి అలంకారంలో దర్శనమిచ్చిన మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి

విశాలాంధ్ర - పుంగనూరు: చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో వెలిసియుండు శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృక సమేత చౌడేశ్వరి దేవి అమ్మవారు దసరా ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ ధరకర్త డా.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో వెలిసియుండు మహిమాన్విత శక్తి స్వరూపిణి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి నిర్వహిస్తున్న దసర మోహొత్సవాలు చిత్తూరు జిల్లా లోనే ప్రసిద్ధ ఆలయాల్లో నిర్వహించే రీతిలో ప్రతి యేడు అత్యంత వైభవంగా చదళ్ల గ్రామదేవత చౌడేశ్వరి దేవి అమ్మవారి కి నిర్వహించడం జరుగుతున్నది.నేడు దసర మహొత్సవాలలో 7వ రోజు దుర్గాదేవి అలంకారంలో ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో పుష్పాలంకారం భక్తులను ఆకర్షించింది. శనివారం ఉదయం నుంచే అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించి పూజలు చేసి అమ్మవారి మ్రొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి దసర సందర్భంగా నిత్యం బెంగళూరు, చిత్తూరు,వేలూరు,తిరుపతి వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు అమ్మవారి దసర మోహొత్సవం లో పాల్గొంటున్నారు. అలాగే దసరా మహొత్సవాలలో భాగంగా నేడు అమ్మవారికి వేద పండితులచే సహస్రనామాలతో హోమాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించడం జరిగింది.దసర మహొత్సవం లో సాయంత్రం అమ్మవారికి పూజ కార్యక్రమం అనంతరం ప్రతి యేడు నిర్వహించే విదంగానే యువకులకు కబడి పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు.భక్తాదులు అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమం లో అమ్మవారి ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.దసర మహొత్సవ పూజ కార్యక్రమంలో వీరివెంట ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, జయ పాల్ రెడ్డి,శంకర్ రెడ్డి,నారాయన రెడ్డి, వెంకట రెడ్డి,వెంకట రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, నాగరాజు రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు నూతన ఆర్డిఓ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు ఆర్డీవో గా చిన్నయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చిత్తూరు ఆర్డీవో గా ఉన్న రేణుకను ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖకు బదిలీ చేసింది. చిత్తూరు ఆర్డీవోగా అనంతపూర్ జిల్లాకు చెందిన చిన్నయ్యను చిత్తూరు ఆర్డీవో గా నియ మించింది. దీంతో ఆయన శనివారం ఆర్డీవో కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా చిత్తూర్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులను కలిశారు.

సరస్వతీ దేవీ అలంకరణలో శ్రీబంగారమ్మ

విశాలాంధ్ర - కార్వేటీనగరం: శర్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీబంగారమ్మ సరస్వతీదేవీ అలంకరణంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి పాలు, పెరుగు, తేనే, పసుపు, చందనం, నారికేళజలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం ఉభయ దారులైన ఉదయకుమార్ శెట్టి కుటుంబ సభ్యులు అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యాక్షుడు రంగనాధమొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్పిళ్లై పలువురు భక్తులు పాల్గొన్నారు.- ముత్యాలమ్మ ఆలయంలో శర్నవరాత్రి ఉత్సవాలు మండల పరిధిలోని ఆకతూరు గ్రామ సమీపంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ ఆలయంలో శర్నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా ఆలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

మేటిమందలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని మేటి మంద లో పశు వైద్యాసంచా లకులు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 95 పశువుల కు పిడుదు ల నివారణకు మందు పిచికారీ చేశారు.అలాగే 40 దూడల కు నట్టల నివారణ కు మందు మందులు అందించారు..మరియు గర్భకోశ వ్యాధులుతో బాధపడుతున్న పాడి ఆవుల కు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి ని. డా.చందన ప్రియ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శనివారం భారత ఎన్నికల కమిషన్ వారిచే ఓటింగ్ యంత్రాల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ పరిశీలన కోసం జిల్లాకు కేటా యించబడిన జాయింట్ ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, కర్ణాటక, ఎఫ్ఎల్ సి ప్రక్రియ పరిశీలన నోడల్ అధికారి వి. రాఘవేంద్ర కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షి ణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు .స్వామి అమ్మ వార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా 8 మందికి గాయాలు

విశాలాంధ్ర -చిత్తూరు: పెనుమూరు మండలం కలిగిరి కొండ మార్గంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గంగాధర్ నెల్లూరు మండలం బట్టు కంద్రిగ గ్రామానికి చెందిన సుమారు 30 మంది ఐదవ శనివారాన్ని పురస్కరించుకుని ట్రాక్టర్ లో పెనుమూరు మండలం కలికిరి కొండ పై కలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు .మొక్కులు తీర్చుకొనితిరిగి వస్తున్న సమయంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ట్రాలీలో ఉన్న ఎనిమిది మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై ట్రాక్టర్ లో ఉన్న వారిని రక్షించారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. 8 మందికి గాయాలు కావడంతో వారిని వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం - జిల్లా జడ్జి భీమ్ రావు

చిత్తూరులో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- చిత్తూరు:విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరులను స్మరించుకోవడం మన భాద్యత అని, వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని చిత్తూరు జిల్లా జడ్జి భీమ రావు తెలిపారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం చిత్తూరు ఆర్మ్డ్ రిజర్వు పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు.చిత్తూరు జిల్లా జడ్జి భీమ రావు , జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి,స్మృతి పరేడ్ కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసుల అమరవీరుల సంస్మ రణ దినోత్సవం నిర్వహించుకుంటామన్నారు. ప్రజాశ్రేయస్సు, శాంతి భద్రతలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పోలీసులు తమ ప్రాణాలను లోడ్డి విధులు నిర్వహిస్తున్నారని, పోలీసులకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. జిల్లాలోని పోలీసులు అండగా ఉంటూ అనేక రకాలుగా వారిని ఆదుకుంటున్నారన్నారు. పోలీసులు పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తిస్తే వారికి అదే సంతోషం ఇస్తుందన్నారు. విద్యార్థులు, సమాజంలో ఉన్న ప్రజలు క్రమశిక్షణతో మెలిగేందుకు అవగాహన సదస్సులు కల్పించాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీలను కోరుతున్నామన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అన్నారు. శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తున్న పోలీసులను సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు.జిల్లా ఎస్పీ శ్రీ వై.రిశాంత్ రెడ్డి మాట్లాడుతూదేశం కోసం ఎంతో మంది జవాన్లు తమ ప్రాణాలను అర్పించారన్నారు. ప్రజా రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగనిరతిని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామన్నారు. సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు. ఆగష్టు నెలలో పుంగనూరులో అల్లరి మూకల దాడిలో చిత్తూరు పోలీసులు 50 మంది వరకు గాయాలపాలైనారు, ఒక కానిస్టేబుల్ తన కంటి చూపును సైతం పోగొట్టుకున్నారు. అల్లరి ముష్కరులు ఇంతటి విధ్వంసం చేసిన పోలీసు వారు తమ మనోస్థైర్యాన్ని కోల్పోకుండా ప్రజల శాంతికి భంగం వాటిల్లకుండ లా అండ్ ఆర్డర్ ను కాపాడుటలో తమదైన నేర్పును ప్రదర్శించారని చెప్పారు. అమరులైన అందరి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ, నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులైన పోలీసు కుటుంబ సభ్యులను శాలువతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.జిల్లా అటవీశాఖ అధికారి చైతన్య కుమార్ రెడ్డి, మాట్లాడుతూ1959 అక్టోబర్ 21న జరిగిన దురదృష్ట సంఘటనను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను సంస్మరణం చేసుకోవడం కోసం ప్రతి ఏటా ఈ రోజున పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. కరోన లాంటి ప్రమాదకరమైన వైరస్ ప్రపంచం అంతటా వ్యాప్తి చెందినప్పుడు అందరు ఇళ్ళకు పరిమితమైన కూడా ఒక్క పోలీసు మాత్రమే వారి విధి నిర్వహించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మీ, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. శ.నాగేశ్వరరావు, చిత్తూరు నగిరి డిఎస్పీలు.శ్రీనివాస మూర్తి కె.రవి కుమార్ ఎస్ బి డిఎస్పి వి.శ్రీనివాసులు రెడ్డి, మహిళా డిఎస్పి జె.బాబు ప్రసాద్, డి.టి.సి. డి.ఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ ఇంచార్జ్ డి.ఎస్పీ విష్ణు రఘువీర్, ఏఆర్ డిఎస్పి మురళీధర్, పలువురు సి.ఐ లు, ఆర్.ఐ. లు, ఎస్సై లు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఉదయ్ కుమార్, పోలీస్ ఆఫీస్ సిబ్బంది పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కార్వేటినగరం చరిత్రకు పూర్వ వైభవం తీసుకొస్తా

---- డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ----

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో రాచరిక కట్టడాలకు నిలయమైన కార్వేటినగరం చరిత్రకుపూర్వవైభవంతీసుకొస్తానని రాష్ట్రఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. శనివారం కుప్పాని గుంట అటవీ ప్రాంతాన్ని డీఎఫ్వో చైతన్యకుమార్‌రెడ్డితో కలసి ఏకో టూరిజం ఏర్పాటుకు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో రాజు లు అడవిని కొట్టి(తమిళంలో కాడువెట్టి నగరం) నగరంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది రాణులు, రాజులు జీవించిన పాతు గడ్డగా పేరొందిన ప్రాంతమని ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం చొరవతో నగరం చరిత్రకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. తాను 1972 నుంచి నగరం అభివృద్ధికి పోరాటం చేస్తున్నాని, అది ఇప్పుడు సాధ్యంకానుందనిగుర్తుచేశారు. కార్వేటినగరం ప్రాంతలో ఏకో టూరిజం ఏర్పాటు చేయడం వల్లా కార్వేటినగరం దిన దిన అభి వృద్ధి చెంది నియోజక వర్గానికి తలమానికంగా పిలుస్తోందని ఆశాభావాన్నివ్యక్తంచేశారు. జిల్లా అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, డీఎఫ్ వోగా చైతన్యకుమార్ రెడ్డి రెండు కళ్ల లాంటి వారని వారు రావడంతో నియోజకవర్గంలో ఏడు చోట్ల రోడ్లు ఏర్పాటుకు డీఎఫ్వో ద్వారా డీఫారెస్టుగా క్లీరెన్స్ తీసుకు రావడం జరిగిందన్నారు. ఏకో టూరిజాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయండి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అదనపునిధులుమంజూరుచేయడానికిసిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి:

కలిగిరి కొండపై చోటు చేసుకున్న విషాదంపై డిప్యూటీ సీఎం నారాయణస్వామి దిగ్భ్రాంతికి గురైయ్యారు. సమాచారం అందుకున్న మంత్రి చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్కు ఫోన్ చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, అలాగే ఆదివారం గంగాధర నెల్లూరు మండలం బట్టు కంద్రిగ గ్రామానికి సందర్శించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎలాంటి విషాదం చోటు చేసుకోకుండా చూడాలని సూచించారు. మంత్రి వెంట సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, ఎంపీటీసీ వెంకటేష్, మాజీ రైతు విభాగం నారాయణస్వామి.కార్యదర్శి పద్మనాభశెట్టి పలువురు ఉన్నారు.

పెద్దిరెడ్డి లక్ష్మిరెడ్డి విగ్రహ ప్రతిష్టకు శ్రీకారం

విశాలాంధ్ర -సదుం : ఇటీవల కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ వైద్యశాల పరిధిలో రాష్ట్ర మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి తండ్రి పెద్ది రెడ్డి లక్ష్మిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శిపెద్దిరెడ్డి అన్నారు. వైద్యశాల ఏర్పాటుకు మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి తండ్రి పేరిట సుమారు ఎనిమిది కోట్ల రూపాయలు విలువైన స్థలాన్ని ఉచితంగా అందజేశారు. దీనితో మరో 12కోట్లతో వైద్యశాల ఏర్పాటు చేశారు. ఈ మధ్య ప్రారం భించారు. స్థల దాత ఫోటో కానీ విగ్రహం కానీ లేక పోవడం తో మంత్రి తండ్రి విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మండల వైస్ ప్రెసిడెంట్ ఓర్స్ అమరావతి పుత్రజు, ఆసుపత్రి కమిటీ మెంబర్ సురేంద్ర రెడ్డి, ఎల్లారెడ్డి, సూపరింటెండెంట్ పుష్ప కుమారి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక బజారు వీధిలో నివాసం ఉన్న మంజమ్మ కుమారుడు శ్రీనివాసులు పదవ తరగతి చదువు తున్నాడు జడ్పీ హైస్కూల్ నందు శనివారం పరుగుదైనయందు వాలీబాల్ ఆటక వెళ్లి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం పై వస్తున్న శ్రీనివాసులు టాక్టర్ తప్పించబోయి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి ద్విచక్ర వాహనంలో రెడ్డి సంతోష్ ఈ న్యూస్ నలుగురు ఒకే వాహనంపై రావడంతో బ్యాలెన్స్ అదుపుతప్పడంతో తీవ్ర గాయాల ఈ ముగ్గురికి హటావోటిన స్థానిక వైద్యశాలకు తరలించారు వైజాగ్ పవన్ కుమార్ వైద్యం అందిస్తుండగానే మృతి చెం దాడు ఛాతిపై బలమైన గాయం పురుషాంగలంపై బలమైన గాయం కావడంతో మృతి చెందినట్లు వైద్యాధికారి తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు అలాగే మండలంలో సింగరిగుంట సమీపంలో అతివేగంగా వెళ్లి కారుకు ఢీకొనడంతో పులికోను వంకకు చేను రవి తలకు తీవ్రమైన గాయాలయ్యాయ విజయ వాణి స్కూల్ మలుపు దగ్గర ఆటో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకున్న ఈ సంఘటనలపై స్థానిక సీఐ కృష్ణారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

ఏకో టూరిజం హబ్‌గా కుప్పాని గుంట ఫారెస్టు

రూ.2 కోట్లతో కుప్పానిగుంట అభివృద్ధి : డీఎఫ్ చైతన్యకుమారెడ్డి

విశాలాంధ్ర - కార్వేటీ నగరం: ఏకో టూరిజం హబ్ కుప్పానిగుంట ఫారెస్టును అభివృద్ధి చేస్తామని జిల్లా అటవీశాఖ అధికారి (ఐఎఫ్ఎస్) చైతన్యకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం సమీపంలోని కుప్పాని గుంటను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా డీఎఫ్ వో మాట్లాడుతూ పుత్తూరు-కార్వేటినగరానికి మార్గమధ్యలో ఉన్న కుప్పాని గుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చొరవతో నగర వన యోజన పథకం ద్వారా అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. రెండు కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే రూ. కోటి నిధులు మంజూరు అయ్యాయని డీఎఫ్వో పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు అనుకూలంగా, అడవుల్లోని ఆహ్లాదకరమైన వాతావణాన్ని కల్పించడం కోసం వాకింగ్ ట్రాక్, చిన్నారుల ఆట స్థలం, జిమ్ము, విద్యార్థులకు విద్య పరంగా జ్ఞానాన్ని పెంచే విధం వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలతో పాటు అతిథి గృహం నిర్మాణ చేపట్టి చూపరులను ఆకట్టుకునే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.అనంతరం మంత్రితో పాటు డీఎఫ్ 7 కిలో మీటర్ మేరా నడిచి సందర్శించారు. ఇందులో బాగంగా నక్షత్ర తాబేలు కుప్పానిగుంట ప్రాంతంలో ఆకస్మింగా కనిపించడంతో వాటిని డీఫ్వో నక్షత్ర తాబేలు యొక్క విసిష్టతను వివరించారు. దీంతో మంత్రి వెంట ఉన్న వారు పవిత్రంగా భావించి తాబేలుకు మొక్కులు తీర్చుకున్నారు. డిప్యూటీ సిఎం హోదాలో ఉంటూ అటవీ ప్రాంతాన్ని సందర్శించి మంత్రిని ఇప్పుండే చూస్తున్నారని డీఫో మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎకో టూరిజం ఏర్పాటుకు అనుమతించిన అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామరామచంద్రాండికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెంకట్రాద్రిపురం బటీ ప్రాంతంలో ఉన్న దారి సమస్యను పుత్తూరు ఎఫ్రో తో పాటు కార్వేటినగరం ఎఫ్ ఆర్వోతో కలసి సందర్శించి పరిష్కరించారు. అలాగే కార్వేటినగరం తలమానికంగా ఉన్న స్కంధపుష్కరిణీ, రాణిమహలు సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం ఎస్ఆర్వో వెంకటసుబ్బయ్య, సెక్షన్‌అటవీశాఖ అధికారి రవిరావు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఉప సర్పంచ్ శేషాద్రి, జిల్లా కార్యదర్శి గోపి, రైతు విభాగం కార్యదర్శి పద్మనాభశెట్టి, వెంకటేష్, వెంకటరత్నం, దాము, పలువురు పాల్గొన్నారు.

కార్యకర్త మృతితో ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ



విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ కొటారి గడ్డ గ్రామానికి చెందిన వైయస్సార్ సీపీ సీనియర్ కార్యకర్త సుబ్బారెడ్డి శనివారం ఉదయం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ అక్కడికి చేరు కుని మృత దేహానికి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్, స్థానిక సర్పంచ్ రాజగోపాల్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలిపిన తహసీల్దార్

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి శనివారం నూతనంగా పలమ నేరు ఆర్డీవోగా భాద్యతలు స్వీక రించిన మనోజ్ కుమార్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రంథాలయ అభివృద్ధికి సహకారం

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని వ్యాపారవేత్త భాస్కర శ్రీనివాసులు శెట్టి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు మినీ గ్రంథాలయానికి శనివారం వ్యాపారవేత దాత భాస్కర శ్రీనివాసులు శెట్టి కుమారుడు భాస్కర శివ రాజేష్ జ్ఞాపకార్థంగా రూ 7000 విలువ గల సిమెంటు బల్లలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పర్యవేక్షకులు రెడ్డి హబీబ్ పాల్గొన్నారు.

ఘనంగా 5వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2023 పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ఆమెచూర్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ ఇంటర్ స్టేట్ ఇన్విటేషనల్ టైక్వాండో ఛాంపి యన్షిప్ 2023 పోటీలు తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఇండోర్ స్టేడియంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెం డు రోజులపాటు జరగనున్న ఈ పోటీలకు సుమారు 7 రాష్ట్రాల నుండి సుమారు 200 మంది టైక్వాండో క్రీడాకారులు హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ ఆమెచూర్ టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి గ్రాండ్ మాస్టర్ కే బాబురావు పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ జె.కులశేఖర్, మరో అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ జె.వెంకటరావు,ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ టైక్వాండో అధ్యక్షులు వూక విజయ్ కుమార్,విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి,మెగా మెడికల్స్ అధినేత మహేశ్వర్ గుప్తా,ఎస్ బి బి మెడికేర్ అధినేత చేతన్ కృష్ణ లు హాజరై మొదటి ఫైటింగ్ బౌట్లు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ టైక్వాండో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఆనందరావు, సహాయ కార్యదర్శి వెంకట్, పోటీల నిర్వహణ కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సామాన్యులకు సైతం ఉత్తమ వైద్య సేవలు : ఎంపీడీఓ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండలం వరత్తూరు గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ మమత అయ్యప్ప రెడ్డితో కలిసి ఎంపీడీఓ శ్రీదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమంతో సామాన్య ప్రజలకు సైతం ఉత్తమ వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తేవడమే మన సీఎం జగనన్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ఉత్తమ వైద్యాన్ని అందించి మందులను ఉచితంగా పంపిణీ చేసే వెసులుబాటు మన సీఎం జగనన్న కల్పించాలని ఆమె కొనియాడారు.ఈ సందర్భంగా కంటి పరీక్షలు చేసుకొని చూపు సమ స్య ఉన్న వారికి కంటి అద్దాలను ఉచితంగా ఆమె పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు డా. లక్ష్మీపతి, డా. దివ్య, డా. దుర్గాదేవి, డా. ప్రశాంత్, నాయకులు గోపా ల్ రెడ్డి, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా పోలీసులు, గ్రామ వాలంటీర్లు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బేలుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర -బైరెడ్డిపల్లె : బేలుపల్లి గ్రామం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంపీపీ రెడ్డప్ప సర్పంచ్ విసి వెంకటేష్ అధ్యక్షతన జరిగినది డాక్టర్ విజయ్ చందర్ డాక్టర్ అరుణ్ కుమార్ డాక్టర్ పద్మావతి డాక్టర్ శోభ కంటి వైద్యులు, డాక్టర్ సంతోష్ కిరణ్ ఎముకల కీళ్ల వైద్య నిపుణులు, డాక్టర్ నితీష్ జనరల్ ఫిజీషియన్ మొత్తం 276 మందికి గర్భవతులకు, బాలింతలు, చిన్న పిల్లలకు, బీపీ ,షుగర్ కంటికి మొదలగు వారికి వైద్య పరీక్షలు రక్త పరీక్షలు జరిపి 16 మందిని రిఫర్ చేశారు. వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేయడం జరిగినది సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ అంటువ్యాధులు , అసంక్రమణ, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ ,ఎంపీటీసీ భాస్కర్ మొదలియార్, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ



విశాలాంధ్ర -ఐరాల : విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరపున ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి దంపతులు, ఈవో వెంకటేశు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ దుర్గమ్మ దేవస్థానం చైర్మన్ రాంబాబు, ఈవో రామారావు, విజయవాడ దేవస్థానం ఏఈవోలు సుధారాణి, చంద్రశేఖర్, కాణిపాకం దేవస్థానం ఏఈవోలు రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి మరియు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్డీవోను కలిసిన తహశీల్దార్



విశాలాంధ్ర - చిత్తూరు: ఆర్డీవోగా శనివారం నూతనంగా జీ. చిన్నయ్య పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డిఓ వారి కార్యాలయంలో నూతన ఆర్డీవో ను గంగాధరనెల్లూరు మండల తహశీ ల్దార్ ఇన్బనాదన్ సిబ్బందితో పాటు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు జిల్లాలోని రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పెద్దసంఖ్యలోపాల్గొనినూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు ఆక్రందన దీక్షలు

విశాలాంధ్ర -చిత్తూరు: దీర్ఘకాలిక ఆర్థిక బకాయిల విడుదల కోసం రాష్ట్రోపాధ్యాయ సంఘం ఇచ్చిన పిలుపు మేరకు చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యా యులు ఆక్రందనదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ టి యు నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ముప్పై వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 ముందు నోటిఫికేషన్ అనంతరం నియామకమైన టీచర్స్, ఉద్యగులకు ఓ పి ఎస్ వర్తింపజేయాలని, సిపిఎస్ ఉద్యోగుల ప్రాన్ జమ కావాల్సిన 1750కోట్లు 90 శాతం రావాల్సి డి ఎ బకాయిలు మంజూరు చేయాలని, టీచర్స్, ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన డి ఎ ,పి అర్ సి బకాయిలు కొత్త డి ఎ బకాయిలు 25,000 వేల కోట్లు తక్షణమే చెల్లించాలని, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ బిల్స్ కలిపి 2,500 కోట్ల బకాయి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్, ఆర్థిక కార్యదర్శిమధన్ మోహన్ రెడ్డి, నాయకులు బుడ్డన్న,ప్రభాకర్, లింగమూర్తి, రామకృష్ణ,శ్రీని వాసులు, నరేంద్ర పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోయకొండ ఔట్ పోలీస్ స్టేషన్ తనిఖీ



విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండలో నూతనంగా ఏర్పాటుచేసిన ఔట్ పోలీస్ స్టేషన్ శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం కృష్ణారెడ్డి తనిఖీ నిర్వహించారు ఎస్ పిడిఎస్పి ఆదేశాల మేరకు భక్తుల భద్రత కోసం ఆలయ భద్రత కోసం హెడ్ కానిస్టేబుల్ ను నలుగురు కానిస్టేబుల్ నియమించినట్లు ఆయన తెలిపారు అన్ని సౌకర్యాలతో నూతన భవనాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నూతనంగా ఆలయ ధర్మకర్తల మండలి నియమించడం జరిగింది ఈ కార్యక్ర మంలో ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదుం సచివాలయం నందు జగనన్న సురక్ష



విశాలాంధ్ర -సదుం : సదుం మండలం సదుం సచివాలయం సచివాలయం పరిధిలో 21.10.2023, శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో సదుం జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, గౌరవ మంత్రివర్యుల వ్యక్తిగత సహాయకులు మురళీ కృష్ణా రెడ్డి,ఎంపిడిఓ వరప్రసాద్, జేసీఎస్ సదుం మండల కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ హసీనా, సదుం సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ ఆనంద పాల్గొన్నారు. సదుం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ గిరీషా ఇచ్చిన సమాచారం మేరకు 333 మంది వివిధ రకాల వైద్య సేవలు పొందారని చెప్పారు. ముగ్గురిని ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ కి రెఫెర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చరణ్, డాక్టర్ సుచిత , స్పెషలిస్ట్ డాక్టర్స్ సోమేశ్వర రెడ్డి, డాక్టర్ సుష్మ , ఆప్తమాలాజిస్ట్ పెంచలయ్య, ఎంపీహెచ్ఈఓ ఉదయ్ భాస్కర్,హెల్త్ సూపెర్వైజర్ నీలకంఠ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రషీద్, సదుం మండల వైద్య సిబ్బంది, వాలంటీర్స్, సచివాలయ కన్వీనర్స్,గృహ సారథులు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.